Read India
An Imprint of Pratham Books

# ఎత్తుగా ఎగురుతూ

ద్యా ట్రివే
రిజుతా ఘాటే



Original Story *(Marathi)* Tarangat Tarangat
by Vidya Tiware
© Pratham Books 2004
Third Telugu Edition: 2010

Illustrations: Rijuta Ghate
Telugu Translation: P. Santha Devi

ISBN: 81-8263-547-0

Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th 'C' Main, 6th 'B' Cross,
OMBR Layout, Banaswadi, Bangalore 560 043
✆ +91 80 25420925

Regional Offices:
New Delhi ✆ +91 11 41042483

Typesetting and Layout by: Trimiti Services

Printed by:

Published by PRATHAM BOOKS
www.prathambooks.org

The development of this book was sponsored by
Dubai Creek Round Table, Dubai, U.A.E.

Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc



# ఎత్తుగా ఎగురుతూ

చిత్రాలు
ద్యా టిప్రే

చిత్రాలు
రిజుతా ఘాటే

అనువాదం
పి. శాంతాదే

అమ్మ లాలి పాట మృదు మధురంగా ఉంది.
చందూ ఆ పాట ంటూ పడుకున్నాడు.
అలా జారుకున్నాడు నిద్రలోకి కలలు కనడానికి.
అతని కలలో, అతను ఎగురుతున్నాడు, అలా ఆకాశంలో!



ఎగురుతూ, ఎగురుతూ, తోటలోకి వెళ్ళాడు.
చూడు, చూడు సీతాకోకచిలుక, ఎంత అందంగా ఉందో!
"హలో, నువ్వు ఎలా ఉన్నావు"
అని పలకరించింది సీతాకోకచిలుక చందూని.
"చాలా బాగున్నాను, ధన్యవాదాలు"
అంటూ సమాధానం చెప్పాడు చందు!



చందు ఇంకొంచెం పైకి ఎగిరాడు.
ఎగురుతూ, ఎగురుతుండగా, అతనికి
ఒక పిచ్చుక ఎదురయ్యింది.
"బాగున్నావా" అంటూ పలకరించింది.
"బాగున్నాను, ధన్యవాదాలు" అని
సమాధానం చెప్పాడు చందు.



చందు ఇంకా పైపైకి ఎగిరాడు.
ఎగురుతూ, ఎగురుతూ ఒక గ్రద్దను కలిసాడు.
"చిన్నారి నేస్తమా, బాగున్నావా"
ఆప్యాయంగా పలకరించింది గ్రద్ద.
"నాకు చాలా బాగుంది" అని చెప్పాడు చందు.



చందు ఇంకా ఇంకా పైపైకి ఎగురుతున్నాడు.
ఎగరడం చాలా సులభంగా అనిపించింది.
అలా ఎగురుతూ, ఎగురుతూ ఎంత పైకి
వెళ్ళాడంటే అక్కడ అతనికి ఒక మానం కనిపించింది.
"చందూ, ఎలా ఉన్నావు" అని మానం అడిగింది.
"బాగున్నాను. నీ ప్రయాణం సుఖంగా జరగాలి"
అంటూ చందూ వెంటనే సమాధానం చెప్పాడు.



కొంతసేపట్లోనే చందు ముందుకంటే పైకి ఎగిరాడు.
ఇంకా అలా పైపైకి ఎగురుతుండగానే
ఒక రాకెట్ దూసుకుంటూ పైకి వచ్చింది అతడిని కలవడానికి.
“ఏమండీ, బాగున్నారా” అని రాకెట్ గట్టిగా అరిచింది.
“చాలా బాగున్నాను” అని చందు నవ్వుతూ సమాధానం చెప్పాడు.



చందు ఇంకా పైపైకి ఎగురుతూనే ఉన్నాడు.
ఇప్పుడు ఁణుకు ఁణుకు మంటూ వెలుగుతున్న
నక్షత్రాలు అతని చుట్టూ ఉన్నాయి.
అవన్నీ చందూని చూసి పలకరింపుగా నవ్వాయి,
ఏదో చందు తమలో ఒకడనుకున్నట్లు.
"చందూ, నీకేమనిపిస్తోంది?"
అని ఒక నక్షత్రం చందూని అడిగింది.
"చాలా బాగుంది. ఇది చాలా గొప్ప అనుభవం" అన్నాడు చందు.
ఇంతలో అకస్మాత్తుగా నక్షత్రాలన్నీ కదలడం మొదలెట్టాయి.



చందూని నిద్ర లేపడానికి వాళ్ళమ్మ అతన్ని కదుపుతోంది.
“శుభోదయం, నువ్వెలా ఉన్నావు?”
నవ్వుతూ అడుగుతోంది అమ్మ.
చందు అమ్మని గట్టిగా వాటేసుకుని చెప్పాడు
“ఎప్పుడూకంటే చాలా చాలా బాగున్నాను” అని.



పెద్ద ఆలోచనలు ఆనందకరమైన కథల్లో పిల్లలకు చదవడానికి మరియు ఆనందించడానికి మరిన్ని కథలు.

**ఈ క్రమణికలో మరికొన్ని పుస్తకాలు**

| | |
|---|---|
| మనమంతా జంతువులం | వాయువు అంటే గాలి |
| వృక్షం | |

అనేక భారతీయ భాషలలో ప్రచురితమయి, ఉత్తేజింప చేసే అద్భుతమైన కథలకోసం దర్శించండి www.prathambooks.org

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, పంజాబి, ఉర్దూ మరియు ఒరియా భాషలలో లభ్యమవుతాయి.

PRATHAM BOOKS

అతి తక్కువ ధరలలో అత్యంత  లువైన బాలల సాహిత్యాన్ని, భారతీయ భాషలలో అందించే స్వలాభాపేక్ష లేని ప్రచురణ సంస్థ ప్రథమ్ బుక్స్.

ISBN 81-8263-547-0

Age Group : 3-6 years
Ettuga Egaradam (Telugu)
MRP Rs. 15.00